పెన్షన్ల పంపిణీని ఎంపీడీఓ పరిశీలన

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం ఆకులతంపర కాలనీ సోమరాజపురం గ్రామాల్లో సామాజిక పెన్షన్‌ల పంపిణీని ఎంపిడిఓ త్రివిక్రమ్‌రావు శనివారం పరిశీలించారు. కొందరికి బ్యాంక్ ఖాతాల్లో, 80 ఏళ్లు దాటిన వారికి, అనారోగ్యంగా ఉన్నవారికి వారి ఇంటీ వద్దనే పెన్షన్ల సొమ్ము లను అందజేసినట్లు ఎంపిడివో త్రివిక్రమ్‌రావు తెలిపారు.

కౌంటింగ్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా ఈ నెల నాలుగో తేదీన అధికారుల నిర్వర్తించాల్సిన విధులు, చేపట్టాల్సిన బాధ్యతలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ శనివారం మధ్యాహ్నం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాల ప్రకటనలో ఎక్కడా అలసత్వం వహించకుండా, పూర్తి పారదర్శకతతో పనిచేస్తూ, ప్రత్యేకంగా దృష్టి సారించి ఎవరెవరు ఏయే విధులు నిర్వహించాలనే క్రమంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రౌండ్ వారీగా ఫలితాల ప్రకటన కోసం, ఎన్కోర్లో డేటా ఎంట్రీ, ట్యాబులేషన్ సిబ్బంది కచ్చితత్వంతో పనిచేయడం వంటివి కీలకమన్నారు. కౌంటింగ్ కు 24 గంటల ముందు చేయాల్సిన పనులను ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా కౌంటింగ్ సాగేందుకు బాధ్యతలు కేటాయించిన ఆయా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ జి ఆర్ రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అన్ని మండలాల తహాశీల్దార్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు (పోలీస్), ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (కాన్స్టిట్యూషన్స్)లు హాజరయ్యారు.

పేద విద్యార్థి ఇంజనీరింగ్ ఫీజు చెల్లించిన స్పందన ఫౌండేషన్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం బడేకుప్పన్నపేటకి చెందిన కె.పి స్పందన ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పేద విద్యార్థి ఇజ్జిన జోషి కుమార్ ఇంజనీరింగ్ విద్య కొనసాగించడానికి సాయం అందించింది. జోషి చిన్న నాడే తండ్రిని కోల్పోయి అమ్మ దర్జీపని సంపాదనతో, టెక్కలి ఐతం కాలేజీ లో ఇంజనీరింగ్ 3 వ సంవత్సరం చదువుతున్నారు. కాలేజీకి కట్టాల్సిన బకాయి, ఉద్యోగ శిక్షణకు 13000 రూపాయలు కట్టాలని తనకు సాయం చేయాలని సోషల్ మీడియా ద్వారా విద్యార్థి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందన ఫౌండేషన్ సభ్యులు స్పందించి ఫీజు చెల్లింపు కి కావాల్సిన సొమ్మును విద్యార్థి, హాస్టల్ కి వెళ్లి శనివారం అందజేశారు. ఆ విద్యార్థి చదువు పూర్తి అయ్యేంతవరకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. సాయం ఎలాంటిదైనా ఏ ప్రాంతానికి అయినా, ఎవరికి అయినా మా సంస్థ సభ్యులు, దాతలు ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని స్పందన ఫౌండేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు షణ్ముఖరావు, నరసాపురం పంచాయతీ సర్పంచ్ దుక్క భూషణ్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమ:లో సురేష్ రెడ్డి, సిమ్మన్న , చందు తదితరులు పాల్గొన్నారు.

గ్రాంట్లీ ప్రాంగణ నియామకాల్లో 29 మంది ఎంపిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు గ్రాంట్లీ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 29 మంది విద్యార్థినిలు 6 లక్షల వార్షిక వేతనంతో కొలువులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె శివశంకర్ తెలియజేశారు. వీరిరువురూ మాట్లాడుతూ ప్రస్తుత అకడమిక్ సంవత్సరంలో ఇప్పటివరకు మంచి వార్షిక వేతనంతో 363 ప్రాంగణ నియామకాలు సాధించాం అన్నారు,ఇటీవల విడుదల చేసిన ఐ సెట్ లలో కూడా మంచి ర్యాంక్స్ తమ విద్యార్థులు సాధించినట్లు తెలియజేశారు. దీనికి కారణం డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఉద్యోగాలకు ఉపయోగపడే క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు. అదేవిదంగా ప్రస్తుత రోజులలో సాఫ్ట్వేర్ రంగాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న కోడింగ్ పైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం అని, అంతేకాకుండా ఇంగ్లీష్ కమ్యూనికేషన్ పై మీ ప్రో,కంప్యూటర్ లాంగ్వేజ్ ల పై సిస్కో,ఒరాకిల్ అకాడమీలతో అవగహన ఒప్పందాలను చేసుకున్నామని ఇవి విద్యార్థినిలకు ఉద్యోగాలు సాధించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. వీటితో పాటు ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. క్యాంపస్ కొలువులే కాకుండా అకడమిక్ పైన కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి యూనివర్సిటీ స్థాయి పరీక్షా ఫలితాలలో మొదటి స్థానాలలో ఉంటున్నామన్నారు. ప్రస్తుతం తమ కళాశాలలో అందిస్తున్న శిక్షణ ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణ, ఉత్తమ పలితాలు, కార్పొరేట్ కొలువులతో తమ కళాశాల శ్రీకాకుళం జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఉద్యోగాలు సాదించిన విద్యార్థినిలను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా ఎన్.శేషారెడ్డి,సెక్రటరీ డా ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా బి.ఈ.వి.ఎల్ నాయుడు అభినందించారు.

అందరి దృష్టి ఆ నాలుగవ తేదీ వైపే...

విశాలాంధ్ర-పోలాకి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పార్లమెంట్ శాసనసభ ఎన్నిక ల ఫలితాలు కోసం అందరి దృష్టి ఆ నాలుగో తేదీ వైపే ఉంది.ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసినప్పటికీ ఎంతో ఆత్రుతతో ఫలితాలు కోసం ఎదురుచూస్తున్నారు.గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలలో అభ్యర్థులు ఎన్నో "కలల్లో " ఉన్నారు.గ్రామాల్లో మేమంటే మేమేనని ఉత్సాహంగా ఉంటున్న నాయకులు కార్యకర్తలు ఎవరి ధీమాలో వారు ఉన్నారు. ఫలితాల కోసం ఎంతో ఆసక్తిగా అనాలుగో తేదీ కోసం ఓటర్ చూస్తున్నట్లుంది.నేను ఓటు వేసిన అభ్యర్థి గెలుపొందుతారో లేదో నని ఆత్రుతలో ఓటరు ఉన్నారు.ఇటీవల అనేక సర్వేలు ఎగ్జిట్ పోల్స్ పై అంతంత నమ్మకం ఉన్నప్పటికీ అనాలుగు తేదీ ఫలితాలు వైపే అందరి దృష్టి ఉంది.అనేక అభిప్రాయాలు కూడికలు తీతవేతలతో చేపట్టిన ఎన్నికల ఫలితాల సర్వేలు వెలువడినప్పటికీ అసలైన ఫలితాల వెలువడే రోజు కోసం ఎదురుచూస్తున్నారు.మంగళవారం 4వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్య నిర్మాణ అభివృద్ధిపై ఓటర్ నిర్ణయం ఉందని విశ్లేషకులు చెప్తున్నారు.

ప్రాణం విలువ తెలియని వైద్యులకు... శ్రద్ధాంజలి!

కొడుకును కోల్పోయిన తల్లిదండ్రుల కడుపు కోత

విశాలాంధ్ర-నందిగాం : పాము కాటుకు ముళ్ళు గుచ్చుకోవడానికి తేడా తెలియకుండా వైద్యం అందించడంలో కాలయాపన చేసి మా కుమారుడు మృతికి కారణమైన వైద్యులారా మీకు నా కుమారుడుతో కలిసి శ్రద్ధాంజలి. బాధిత తల్లి ప్రధాన రహదారిలో ఫ్లెక్సీ రూపంలో శనివారం తన ఆవేదన వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళితే... టెక్కలి మండలం చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన సాయివినీత్ 13 అనే బాలుడు తోటి విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడుతుండగా అక్కడ సమీపంలో ఉన్న పొదల్లోకి బాలు వెళ్ళగా దానిని తెచ్చేందుకు వెళ్లి అందులో చేయి పెట్టి బంతి తీస్తుండగా పాముకాటు వేయడంతో బాలుడు కుప్ప కూలిపోయి స్పృహ కోల్పోయాడు. ఈ విషయాన్ని తెలుసుకుని తల్లిదండ్రులు హుటాహుటిన వచ్చి టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు రెండు గంటలసేపు కాలయాపన చేసి తరువాత చేయలేత్తేసారని శ్రీకాకుళం రిమ్స్‌కి తీసుకెళ్లాలని చెప్పారని, మార్గమధ్యలో వెళుతూ బాలుడు మృతిచెందాడు. ఈ విషాద ఘటనతో బాలుని తల్లిదండ్రులు మురళి నిరోషాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పేరుకి ప్రభుత్వ ఆసుపత్రి. కానీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు మాత్రం చేయితడపనిదే అక్కడ వైద్యం అందదు. కాదు చేయరు. ఇది ఒక్కటే కాదు యావత్తు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిస్థితి ఇదే. ఆసుపత్రి సిబ్బందికి ఎంతోకొంత చేయితడపనిదే వైద్యం అందే పరిస్థితి నేడు లేదు. నాయకులకు మాత్రం ఇదేదీ పట్టదు. డాక్టర్లు తీరుకూడా చెప్పడానికి మాటల్లేవ్. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలపై దృష్టిసారించి వైద్యం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

దోమలు నిరవరణతో వ్యాధులు అరికట్టవచ్చు

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: దోమలు నివారించుట ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని, జూన్ నెలలో మలేరియా వ్యతరేక మాసోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని డి.ఎం.అండ్.హెచ్.ఓ. బి.మీనాక్షి అన్నారు. జూన్ 1 నుండి 30 వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సంధర్భంగా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ఆరోగ్య, మునిపల్, సచివాలయ సిబ్బందితో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి డి.ఎం అండ్ హెచ్.ఓ. బి.మీనాక్షి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మాసంలో మలేరియా మరియు డెంగీ వ్యాధులయొక్క నియంత్రణచర్యలను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా నిర్వహిస్తున్నామని. 2016 సంవత్సరం నుండి మలేరియా, డెంగ్యు కేసులు తగ్గుతూ వస్తుందని తెలియచేయుటకు ఆనందంగా ఉందన్నారు. డెంగ్యు 2021 లో 117 కేసులు, 2022 లో 89 కేసులు, 2023 లో 54 కేసులు, 2024 లో 5 కేసులు ఇంతవరకు గుర్తించడమైనదిని. మలేరియా 2021 లో 22 కేసులు, 2022 లో 9 కేసులు, 2023 లో 11 కేసులు, 2024 లో 1 కేసుఇంతవరకు మలేరియా నమోదు అయినవి. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియాకు సంబంధించి నిర్ధారణ పరీక్షల జరిపి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

రోజు విడిచి రోజు జ్వరం, వనుకుతో కూడిన జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులు, వాంతులు చెమటలు పట్టుట, తీవ్రమయిన కేసులలో ఫిట్స్ మరియు అపస్మారక స్థితి వంటి లక్షణాలు మలేరియా వ్యాధి లక్షణాలన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని, పడుకునేటప్పుడు దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం చేయు కీటకనాశిని పిచికారీ తప్పనిసరిగా చేయుంచుకోవాలన్నారు. పిల్లలకు చేతులు, కాళ్లకు నిండుగా ఉండే దుస్తులు వేయాలని, సొంత చికిత్స చేయకుండా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి రక్త పరీక్ష చేయించు కొని వైద్యులు సూచించిన మందులు తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పి.వి సత్యనారాయణ, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ప్రముఖ సంఘ సేవాకర్త మంత్రి వెంకటస్వామి, మలేరియా కృన్సల్టెంట్ శ్రీకాంత్, ఎస్.యు.ఓ కె సూరిప్ప రావు, ఎం నరసింహులు, మురళీ సాయికుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎ.ఎన్.ఎం. మలేరియా నివారణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూంలను నియోజకవర్గాల వారీగా ఆముదాలవలస రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూంలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించి సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ రోజున ఈవీఎంలను కౌంటింగ్ గదులకు తీసుకువచ్చే విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ నుండి పార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలించి వలు సూచనలు జారీ చేశారు. అంబులెన్స్ లు నిలుపు స్థలం, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేయనున్న స్టాల్స్, ఫుడ్ స్టాల్స్, తదితరమైనవి ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జడ్పీ సీఈవో డి. వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, డిపిఓ వెంకటేశ్వరరావు, చల్లా ఓబులేసు, డిప్యూటీ సిఈఓ వెంకటరామన్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలంలో గల సంతబొమ్మాళి శాఖ గ్రంథలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారనీ తెలిపారు. గెలుపొందిన విజేతలకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ముగింపు సందర్భంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎస్‌విజె విద్యార్థికి ఐసెట్‌లో 1122 ర్యాంక్

విశాలాంధ్ర-కవిటీ: మండల కేంద్రమైన కవిటి ఎస్ వి జే విద్యాసంస్థలలో డిగ్రీ విద్యార్థి ప్రతిభ కనబరిచి ఐ సెట్‌లో 1122 ర్యాంక్ సాధించినట్లు ఎస్ వి జే మేనేజ్మెంట్ బి వి వి ప్రసాద్‌రావు తెలిపారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థినీ పులారి ఝాన్సీ (ఎంపీసీ ఎస్) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఏపీ ఐసెట్ 2024 లో పాల్గొని ప్రతిభ కనబరిచి 1122 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థి ఝాన్సీకి మానేజ్మెంట్ బివివి ప్రసాద్‌రావు, ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

యధేచ్ఛగా ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండల పరిధిలో ప్రవహిస్తున్న మహేంద్రతనయ నది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా జరుగుతున్న విషయం బహిరంగ రహస్యం. సోంపేట, మందస మండలాల పరిధిలో మహేంద్రతనయలో ఇసుక తవ్వకాలపై నిషేదం ఉన్నప్పటికీ అక్రమంగా తవ్వకాలు జరుపుతూ ట్రాక్టర్ల ద్వారా సోంపేట, మందస మండలాలకు అక్రమ రవాణా సాగిస్తున్న విషయం జగమెరిగిన సత్యం. దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇటీవల మైనింగ్ శాఖ అధికారులు ఉన్నతస్థాయిలో వెళ్లిన ఫిర్యాదులు మేరకు ఇటీవల జిల్లాకు చెందిన మైనింగ్ అధికారులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పోలీసులు కలిసి సంయుక్తంగా సోంపేట మండల పరిధిలో దాడులు చేయడంతో అదే సమయంలో రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన విషయం తెల్సిందే. ఈ విధమైన తనిఖీల పట్ల సర్వత్రా అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోంపేట మండలంలోనే పని చేస్తున్న ఇటు సోంపేట, బారువ పోలీసులు గాని, సోంపేటలో ఉన్న సెబ్ అధికారులు, రెవెన్యూ అధికారులు గాని ఇసుక రవాణా విషయంలో కనీసం కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రతినెల నది నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల యాజమాన్యాలు నెలవారి ముడుపులు చెల్లిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ముడుపులు అధికార పార్టీలో కొంత మంది నేతలకు కూడా అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే కళ్లెదుట అక్రమాలు జరుగుతున్నా కనీస చర్యలు లేకుండా అధికారులు తనిఖీలకు దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. ఉన్నత స్థాయిలో పబ్లిక్ నుంచి ఫిర్యాదులు వెళ్లినప్పుడు మాత్రమే నామమాత్రంగా తనిఖీలు చేపట్టి అనంతరం వాటి జోలికి వెళ్లడం లేదని పబ్లిక్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారుల తీరు మారనంత వరకు మహేంద్రతనయ నది అక్రమ తవ్వకాలతో పూర్తిగా గుల్లబారి పర్యావరణానికి కీడు చేస్తుందని చెప్పడంలో నందేహం లేదు.

నిరుపేదకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని డిగోనవపుట్టుగ పంచాయతీ పరిధిలో గల వి.జల్లుపుట్టుగ గ్రామం కు చెందిన నిరుపేదకు అంజనా యూత్ అసోసియేషన్ సంస్థ, బెంతో ఒరియా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్,కమ్యూనిటీ సహకారంతో ఆర్థిక సహాయం అందజేశారు.దాశరధి దళాయి గతకొంత కాలంగా పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.వైద్యం కోసం సుమారు రెండు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. కూలి నాలి చేసి జీవనం సాధించే కుటుంబం కావడంతో వైద్యం చేయించేందుకు ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా వినిపిస్తుంది.విషయం తెలుసుకున్న అంజనా యూత్ అసోసియేషన్ సంస్థ,బెంతో ఒరియా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ సహకారంతో 30 వేల రూపాయలు దాశరధి దళాయి కి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంజనా యూత్ సభ్యులు,బెంతో ఒరియా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు తీర్చాలి : జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రానున్న వర్షాకాలం నేపథ్యంలో వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్తు శాఖలకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎప్పటికప్పుడు సమస్యలను తీర్చాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ కోరారు. జడ్పీ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామీణ నీటి సరఫరా, ఏపీఈపీడీసీఎల్, వ్యవసాయ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి, ఆయా శాఖల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పలువురు జడ్పిటిసి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులు జవాబు ఇచ్చారు. వైయస్సార్ సుజలధార పేరుతో ప్రారంభమైన ఉద్దానం మంచినీటి పథకం పూర్తిస్థాయిలో పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏ చిన్న పొరపాటుకు తావివ్వరాదని పిరియా విజయ స్పష్టం చేశారు. లీకేజీలు, మెయింటినెన్స్, పెండింగ్ పనులను త్వరితగతను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వోల్టేజ్ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల కాలంలో 1459 పనులు చేపట్టామని, కొత్తగా ఏడు సబ్ స్టేషన్ లను నిర్మించామని పేర్కొన్నారు. పలువురు సభ్యులు లేవనెత్తిన సబ్ స్టేషన్ల స్థలాల ఆక్రమణలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖాధికారి కే శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు గాను 1.70 లక్షల హెక్టార్లలో పంటలు పండించేందుకు ప్రణాళికలు రూపొందించామని, దాదాపు 36 వేల క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 6 నుంచి రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. స్వర్ణ 1318 రకం, 1224 రకం ధాన్యం విత్తనాలను ఈసారి అధికంగా పంపిణీ చేస్తామని అందుకు తగ్గ స్టాక్ పాయింట్లను సిద్ధం చేశామని పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 33 రోజుల సగటు పని దినాలు కల్పించామని డుమా ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టి రాజు తెలిపారు. ఆ శాఖపై చర్చ లో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు జోరుగా పనులు చేపడతామని, అందుకు తగ్గ ప్రణాళిక సిద్ధంగా ఉందన్నారు. వచ్చే మార్చి నాటికి జిల్లాలో జాబ్ కార్డు ఉన్న వారందరికీ 75 రోజుల కనీస పని దినాలను కల్పిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. జిల్లాలోని 1.55 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై చర్చలో భాగంగా జిల్లా వైద్య శాఖాధికారి బి మీనాక్షి మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సైతం జిల్లాలో మందులు అందుబాటులో ఉన్నాయని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానం ద్వారా అవసరమైన వారికి అన్ని రకాల మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామని తెలిపారు. జూన్ నెలలో మలేరియా కేసులు, జూలై నెలలో డయేరియా కేసులు నమోదవుతుంటాయని, వీటికి చెక్ పెట్టేందుకు తగిన ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే లాగా, నీరు ఎక్కడా నిలవ ఉండకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్లు సిరిపురపు జగన్, పాలిన శ్రావణి, జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్, బీసీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, సెట్ శ్రీ సీఈఓ ప్రసాదరావు, తూర్పు కాపు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అందవరపు సూరిబాబు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విమలమ్మ ట్రస్ట్ సేవలు సమాజానికి ఆదర్శం కావాలి

- విశ్వ సాహితి అధ్యక్షులు పివిఎన్ మాస్టర్

విశాలాంధ్ర-ఆమదాలవలస: పేద ప్రజల పట్ల ప్రేమ మమకారం సేవాభావం కలిగి ప్రభువైన యేసు క్రీస్తు యందు గొప్ప విశ్వాసం గల విమలమ్మ ట్రస్ట్ సేవలు సమాజానికి ఆదర్శం కావాలని ప్రముఖ విశ్వసా హితి అధ్యక్షులు పొన్నాడ వరాహ నరసింహులు మాస్టారు అన్నారు. పట్టణంలో గల రైల్వే గేటు చిట్టెమ్మ కోటర్స్ లో ఉన్న షిలోహం ప్రార్థన మందిరం ఆవరణంలో శనివారం ఏ ర్పాటు చేసిన ఉచిత వైద్య శిబి రాన్ని ఆయన ప్రారంభించిన సంద ర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఏసు క్రీస్తు నందు మంచి విశ్వాసం గల మెండ విమలమ్మ గత 25 ఏళ్ల క్రితం ఈ ప్రాంతంలో పేదలు నివసించే ప్రాం తానికి తన అనుచరులతో వెళ్లి పేదల కష్టసుఖాలు తెలుసుకొని వారికి ఆర్థి కంగ ఆదుకోవడమే గాక దైవ శక్తితో వారికి ప్రార్థన చేసి సేవలం దించే వా రిని ఆయన తెలిపారు. పేద సమా జానికి సేవ చేయాలని నిరంతరం విమలమ్మ ఉండేవారని ఆయన పేర్కొన్నారు. ఆనాడు ఆమె అందిం చిన సేవలే నేటికీ పేద ప్రజల మనసు ల్లో నిలిచిపోయాయని పివిఎన్ పేర్కొ న్నారు. పేదల కోరిక మేరకు ఆయా నివాసిత ప్రాంతాల్లో ఆమె శిలా విగ్ర హాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని పి.వి ఎన్ మాస్టర్ సూచించారు. అదే విధంగా ఈ కార్య క్రమంలో మెండ విమలమ్మ ట్రస్ట్ చైర్మన్ ఎం శ్రీనివా సరావు మాట్లాడు తూ ఈ ప్రాంతంలో ఉన్న పేదల కోరిక మేరకు తాను విమ లమ్మ పేరున సేవలు కొనసాగి స్తు న్నానని ఆయన తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా ప్రతినెల పలు సేవా కార్యక్ర మాలతో పాటు వార్షి కోత్సవాల సందర్భంగా భారీ ఎత్తున మరిన్ని కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని ఆయన వివరించారు. అదేవిధంగా ఈ ట్రస్ట్ సెక్రెటరీ ఎమ్మెస్ ప్రసాద్ మాట్లాడుతూ తమ సేవా కార్యక్ర మాల్లో పేద ప్రజలను భాగస్వాము లు చేయడంతో పాటు మేధావు లు ఉద్యోగ ఉపాధ్యాయులు అన్ని వ ర్గాల ప్రజలు సూచనలు సలహాలు తీసుకొని మరిన్ని సేవలు ఈ ట్రస్ట్ ద్వారా నడిపిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాగోలు జేమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీనాథ్ డాక్టర్ అలేఖ్య ఏరియా మేనేజర్ ఎల్ శ్రీధర్ ఫార్మసిస్ట్ విశ్వ నాథం పిఆర్ఓ త్రినాథ్, కుమార్ రాంబాబు తో పాటు ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ కూన రాఘవ నాయుడు డాక్టర్ చాపర అనూష తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

గుజరాతిపేట ప్రజలకు తప్పని విద్యుత్ అగచాట్లు

ఎన్ని ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం

విశాలాంధ్ర-అరసవల్లి : నగరం నడిబొడ్డున ఉన్న గుజరాత్ పేట ప్రాంత విద్యుత్ వినియోగదారులకు సంబంధిత శాఖ సిబ్బంది, అధికారులు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారనే విమర్శలు ఈ ప్రాంత ప్రజల నుండి వినిపిస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఇదే విషయమై అటు ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదులు చేస్తున్న కల్లబొల్లి కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారే తప్ప కనీసస్థాయి స్పందన కూడా కానరావడం లేదన్నది వీరి అభిప్రాయంగా ఉంది. గుజరాతిపేట, తోట వీధి ప్రాంతాలకు నలువైపులా విద్యుత్ సరఫరా ఉంటున్నప్పటికీ కేవలం మధ్యలో ఉన్న ఈ చిన్న బాగం మాత్రం చిలకపాలెం సబ్స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా చేయడమే ఈ సాంకేతిక సమస్యలకు, విద్యుత్ కోతలకు ప్రధాన కారణమనేది వాస్తవం. ఇదే లైన్ ద్వారా తోటపాలెం, పొన్నాడ తదితర గ్రామీణ ప్రాంతాలకు సైతం సరఫరా జరుగుతుండడం వలన విద్యుత్తు లోడు అధికంగా పెరిగి గ్రామీణ ఫీడర్ తరహాలోనే తోటవీధి, గుజరాతిపేట ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ కోతలు ఉంటున్నాయి. వాస్తవానికి గతంలో టౌన్ ఫీడర్ ద్వారా ఈ ప్రాంతానికి విద్యుత్ సరఫరా జరిగేది. అనంతరం విద్యుత్తు లైన్లో మరమ్మతు పేరుతో రూరల్ ఫీడర్ పరిధిలోకి ఈ ప్రాంతాన్ని చేర్చడంతో ఇక్కడ ప్రజలకు విద్యుత్తు విభాగం ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తుందని వినియోగదారులు తీవ్రంగా మండిపడుతున్నారు. విద్యుత్ బిల్లులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధలో కనీసం ఒక శాతం వినియోగదారుల సమస్యల పట్ల చూపించినట్లయితే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారం అయ్యేదని, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తోటవీధి ప్రాంత ప్రజల విద్యుత్ కష్టాలు నేటికీ కొనసాగుతున్నాయని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు కనీస బాధ్యతతో స్పందించి గుజరాత్ పేట, తోట వీధి ప్రాంతాలను టౌన్ ఫీడర్ పరిధిలో చేర్చడం ద్వారా తమ అవస్థలకు అడ్డుకట్ట వేయాలని లేనట్లయితే విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరిస్తున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జోగారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం వైఎస్ఆర్సిపి సిటింగ్ ఎమ్మెల్యే,వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేసిన అలజింగి జోగారావు జన్మదిన వేడుకలు శనివారం ఘనముగా జరిగాయి. పార్వతీపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగారావు జన్మదిన వేడుకలు సందర్భంగా నియోజకవర్గంలోని వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు, మహిళలు పెద్దఎత్తున తరలి విచ్చేసి పుష్పగుచ్చాలను అందజేసి దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారంతా ఆయనకు కేకును కోసి తినిపించగా, జోగారావు కూడా నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కేకును పంచిపెట్టారు. వారంతా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమే కాక జూన్ 4న ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆకాంక్షించారు.

వామ్మో... జూన్...!

జూన్ మాసంలో జేబులు ఖాళీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జూన్ మాసం వచ్చిందంటే విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు ఖాళీ కావాల్సిందే. విద్యా సంవత్సరం ఆరంభసమయం కావడంతో తల్లిదండ్రులు పిల్లలను ఏ స్కూల్‌లో చేర్పించాలనే హడావిడాలో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చర్పించాలంటే ఈ కాలం తల్లిదండ్రులు అంతగా ఆసక్తి చూపడం లేదు. ప్రైవేటు పాఠశాలల ఫీజులు చూస్తుంటే తల్లిదండ్రులకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. శనివారం జూనియర్ కళాశాలలు ప్రారంభం కాగా ఈనెల 12వ తేదీ నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు అప్పులు చేసి తలకు మించినభారాన్ని తలకెత్తుకుంటున్నారు. స్కూల్ ఫీజులు, కొత్త పాఠశాలలు , కొత్త పుస్తకాలు, కొత్తబ్యాగులు, కొత్త యూనిఫాంల ఖర్చులను తలుచుకుంటూ తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. గడిచిన రెండేళ్ళుగా వర్షాలు సరిగా పడక, బోరుబావుల్లో నీరు లేక పంటలు పండక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రైవేటు విద్యా సంస్థలు ఫీజులను భారీగా పెంచాయి. పిల్లలను బడికి పంపాలంటే తల్లిదండ్రుకి అప్పుల కుంపటి తప్పడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు, ఉపాధ్యాయులు ఉన్నప్పటికి, విద్యనిల్ అన్న అపనమ్మకం నేటి తల్లిదండ్రుల్లో పాకిపోయింది. కార్పోరేటు పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ, ప్రాథమిక తరగతుల్లో పిల్లలను చేర్పించాలంటే సుమారు రూ. 50 నుంచి రూ. 80వేలు చెల్లించాల్సి వస్తోంది. 5 వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.90 వేలు నుంచి రూ. లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. ఏసీ క్యాంపస్‌లో విద్యను అభ్యసించాలంటే మరో లక్ష రూపాయిలు చెల్లించాల్సి ఉంటుంది. పిల్లల కోసం తల్లిదండ్రులు అప్పోసాప్పో చేసి తలకు మించిన భారాన్ని మోస్తున్నారు. దీనికి తోడు జూన్ మాసంలో రైతులు పంటలను సాగు చేసే సమయం వస్తుంది. దీంతో పంటలను సాగు చేసుకోవాలా లేక పిల్లలకు ఫీజులు చెల్లించాలా అనే సందిగ్ధంలో రైతులు మదన పడుతున్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి సరైన సమయానికి వర్షాలు లేకపోవడంతో బోరువావుల్లో, చెరువుల్లో నీరు లేక అడుగంటిపోయాయి. వేసిన పంటలు కూడా చేతికి అందక కొంతమంది. పండిన పంటలనుకొనుగోలులేక రైతులు నష్టాల బారిన పడ్డారు. ఒక పక్క పిల్లలను స్కూల్‌లో చేర్పించాలంటే డబ్బులు లేక చేర్పించక పోతే పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైన రైతులకు జూన్ మాసంలో ఇబ్బందులే ఎదురవుతున్నాయి.

వాడవాడల ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల అన్ని గ్రామాలలోని శ్రీ అంజనేయ ఆలయాలతోపాటు శ్రీరామమందిరాల్లో శనివారం భక్తులు, ఆలయ నిర్వాహకులు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండలం ఊడికలపాడు గ్రామంలో శ్రీఅభయాంజనేయ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి సుమారు 2వేలు మందికి ఆలయధర్మకర్తలు మెండ అప్పన్న, భారతి, నేతింటి సింహాచలం, రమాల ఆధ్వర్యంలో గ్రామస్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హనుమంతు అన్నంనాయుడు వాటర్ బోటల్స్ పంపిణీ చేశారు. అలాగే మండలం చలమయ్యపేట, నిమ్మాడ జంక్షన్, దంత, లఖందిడ్డి, గంగరాం, తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. అలాగే ఊడికలపాడు గ్రామంలో ఆలయం వద్ద నేతింటి వెంకటరావు అద్వర్యంలో భజన కాలక్షేపం నిర్వహించారు. చాలీసా పారాయణం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు,



అభిషేకాలు నిర్వహించారు. కొంక్యాన గోవిందరాజులు ఛారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో జరిగిన ఈ వేడుకల్లో ట్రస్టు చైర్మన్ కొంక్యాన మురళీధర్, ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ మధుకర్ విలేకర్, కొంక్యాన వేణుగోపాల్, సావిత్రమ్మ, శివశంకర్, మంగమ్మ, కార్యదర్శి రంగారావు, కోశాధికారి భవానీ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

హనుమాన్ జయంతి సందర్భంగా అన్నసమారాధన

ఆమదాలవలస: నగరంలో గల అయ్యప్ప ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా సుమారు ఐదు వేల మందికి నిర్వా హకులు అన్న ప్రసాద వితరణ చేశారు. శనివారం శ్రీరామ భక్త వీర హను మాన్ జయంతి సందర్భంగా ధర్మశా స్త్ర అయ్యప్ప ఆలయంలో ఉన్న భక్తాంజనేయ ఆలయ ప్రాంగణంలో కుం కుమార్చనలు సింధూరార్చనలు తో ప్రత్యేక విశిష్టమైన పూజలను ఆల య అర్చకులు అరవెల్లి భాస్కర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వ హించా రు. ఈ సందర్భంగా దాతలు నూక లక్ష్మణరావు దంపతులు ఆల య నిర్వహణ కమిటీ సభ్యులు తమ్మినేని గీతా విద్యాసాగర్, శిల్లా మల్లికార్జున్ రావు, అన్నెపు సురేష్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో మో ణంగి వారి వీధి, పాతిన వాని పేట, పూజారి పేట, ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు. హనుమాన్ జయంతి సందర్భం గా కలివరం గ్రామంలో ఆంజనేయ స్వామి వారికి పూజలు జరిపారు. తమ లార్చన నారి కేలార్చన మధ్యా హ్నం ఆంజనేయస్వామి గుడి వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ముద్దాడ పేట చీమల వలస కటియాచార్యుల పేట గ్రామాల్లో ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు చేపట్టారు. వంజంగిపేట వంజంగి గ్రామంలో వెలిసినటువంటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

కవిటి: మండలంలోని జగతి, బెజ్జి పుట్టుగ, బొరివంక, కవిటి, కే.కొత్తూరు, జల్లుపుట్టుగ, కోర్రాయి పుట్టుగ తదితర గ్రామంలలో హనుమాన్ జయంతి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కవిటి ఆటో స్టాండ్ ఆవరణంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద, కే కొత్తూరు, కోర్రాయిపుట్టుగ, జగతి మూడు రోడ్ల కూడలిలో ఉన్న హనుమాన్ ఆలయాలు వద్ద వేకువజాము నుండి భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ నామ సంకీర్తన కార్యక్రమాలు,మహిళలచే కుంకుమ పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జగతి పులకల వీధిలో అన్నసంతర్పన, కుంకమపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

పలాస : హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో పలాస ముత్యాలమ్మ కోనేరు, పలాస పురుషోత్తపురం ఆంజనేయ స్వామి ఆలయం, పద్మనాభపురం, జయ రామచంద్రపురం, పలాస రైల్వే స్టేషన్ క్రీడ మైదానం సమీపంలో ఆంజనేయ ఆలయం, కాశీబుగ్గ ఎల్సి గేటు వద్ద ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయం, పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

మందస: హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం మందస మండలం మందస, హరిపురం, కమలాపురం,బోగాబంద, సుండిపూడి, మకరజోల, వరదరాజుపురం గ్రామాల్లో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు జరిగాయి. భక్తులు వేకువ జాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



సంతబొమ్మాలి: ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా సంత బొమ్మాలి మండలం లో కల ఆయా గ్రామాల్లో గల ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆయా భక్తుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జయంతి ఉత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గల ఆంజనేయ స్వామి ఆలయాల్లో అక్కడి భక్తులు, నిర్వాహకులు ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

షిర్డీసాయిబాబా మందిరంలో హనుమజ్జయంతి వేడుకలు

అరసవల్లి: నగరంలోని విశాఖ 'బీ' కాలనీలో ఉన్న షిర్డీసాయి బాబా మందిరంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మందిరంలో ఆంజనేయ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ విగ్రహానికి పంచామృతాభిషేకాలు, సహస్ర తమలార్చన, 108 సార్లు హనుమాన్

భయాందోళనకు గురిచేసిన పోలీస్‌ల మాక్ డ్రిల్



విశాలాంధ్ర-పలాస: నిత్యం రద్దీగా ఉండే కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల రాజీవ్‌ంధీ విగ్రహం వద్దకు ఆందోళనకారులు ఒక్కసారిగా చేరి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అటువైపు పోలీసులు బెటాలియన్ తుపాకీలతో ముందుకు దూసుకురావడంతో ఆందోళనకారులు టైర్లు తలబెట్టారు. అంతేకాకుండా పోలీసులు వైపు ఆందోళకారులు రాళ్లు విసిరారు. దీనితో వారిపై పోలీసులు బాష్పవాయివును ప్రయోగించి ఆందోళన కారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఇంతలో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఆందోళకారులు, పోలీసులు ఎదురెదురుగా వస్తున్న తరుణంలో ఆందోళన కారులు శృతిమించడంతో వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో ఒకరు గాయపడడంతో తక్షణమే అక్కడకు అంబులెన్స్ చేరుకొని క్షతగాత్రుడును ప్రధమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించి ఆందోళనకారులను చెదరగొట్టారు. శనివారం ఈ సంఘటన బస్టాండ్ పరిసర ప్రాంతాలలో చోటుచేసుకోవడంతో స్థానికులు, ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఇదంతా నిజంగా జరిగిందనుకుంటున్నారా... మే 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఈ నెల 4న వెలువడే క్రమంలో శనివారం సాయంత్రం ఎగ్జిట్ ఫోల్ విడుదల కానున్న నేపద్యంలో మందస్తుగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా పోలీసులు చర్యలు ఇలా ఉంటాయని తెలియజేసేందుకు ఇటువంటి మాక్ డ్రిల్ డెమో ప్రదర్శన నిర్వహించారు. అసలు విషయం నెమ్మదిగా తెలుసుకున్న స్థానికులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. పాత బస్టాండ్ సమీపంలో సుమారు గంటసేపు జరిగిన పోలీస్ మాక్ డ్రిల్ కార్యక్రమం అందరిలో భయాందోళన కలిగించింది . పోలీసుల కనుసనల్లో జరిగిన మాక్ డ్రిల్ ఆ ప్రాంతంలో ఉన్నవారందరికీ ఒక్కసారిగా చుక్కలు చూపించాయి. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ డి.ఎస్.పి. నాగేశ్వరరెడ్డి, కాశీబుగ్గ సిఐ విజయానంద్, కాశీబుగ్గ ఎస్ఐలు పారినాయుడు, వెంకటరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భావోద్వేగాలు కట్టడి చేసుకోవాలి : డిఎస్పి నాగేశ్వరరెడ్డి

సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో గెలుపు,ఓటములు సమానమేనని భావించి ప్రజలు భావోద్వేగాలను కట్టడి చేసుకొని ఘర్షణలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని కాశీబుగ్గ డిఎస్పి నాగేశ్వరరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇటీవల కొన్ని ప్రాంతాలలో జరిగిన అల్లర్ల దృష్ట్యా పలాసలో పోలీస్ మాక్ డ్రిల్ డెమో నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే పోలీసులు తీసుకునే చర్యలను వివరిస్తూ డెమోలో పలు ప్రదర్శనలు చేపట్టడం జరిగిందని, ఎటువంటి ఫలితాలు వెలువడినా ప్రజలు సమన్వయం పాటించి, బావోద్వేగాలను అదుపులో ఉంచుకొని ప్రవర్తించాలని అన్నారు. లేని పక్షంలో పలు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

యూనియన్ బ్యాంక్ జోనల్ అధికారిణి మీనన్

విశాలాంధ్ర-పలాస : యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందజేస్తామని విశాఖ జోనల్ యూనియన్ బ్యాంక్ అధికారిణి శాలిని మీనన్ అన్నారు. శనివారం పలాస ఎస్ బి ఐ ఎదురుగా నూతన ఆవరణలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస బ్రాంచ్ ను శ్రీకాకుళం రీజనల్ అధికారి ఎమ్.వెంకట్ తిలక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ దేశంలోనే ఐదవ అతిపెద్ద బ్యాంక్‌గా అవతరించిందని, 21 లక్షల కోట్ల రూపాయలతో వ్యాపార లావాదేవీలు చేస్తుందని అన్నారు. జిల్లాలో లీడ్ బ్యాంకుగా ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. ఖాతాదారులు అభివృద్దే బ్యాంకు అభివృద్ధిగా పేర్కొన్నారు. ఖాతాదారులకు గతంలో ఏ విధంగా సేవలు అందిస్తున్నామో అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా మరింత అంకితభావంతో సేవలందిస్తామని తెలిపారు. శ్రీకాకుళం రీజనల్ అధికారి ఎం.వెంకట్ తిలక్ మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ లో ఖాతాదారులు తమ బ్యాంకును ఎంతగానో ఆదరించారని భవిష్యత్తులో కూడా మరింతగా ఆదరించాలని కోరారు. జీడి వ్యాపారులు 50 కోట్ల రూపాయల వరకు రుణం పొందాలంటే విశాఖ జోనల్‌లోనే మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, దీన్ని జీడి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సేవల విభాగపు అధికారి మురళి కృష్ణ, కాశీబుగ్గ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎస్.రవికుమార్, ఆఫీసర్స్ యూనియన్ రీజనల్ సెక్రటరీ కె. తేజేశ్వరరావు, బ్యాంకు మేనేజర్ యవ్వారి లలితకుమారి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కలున్నాయి.. జాగ్రత్త

- వెంటపడి దాడి చేస్తున్న వైనం
- గగ్గోలు పెడుతున్న స్థానిక ప్రజలు
- గుంపులు గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు

కోటబొమ్మాళి వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలో అదుపు లేకుండా సంచరిస్తున్న కుక్కలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. పట్టపగలే ప్రజలు చుక్కలు చూస్తున్నారు. గ్రామ సింహాలు ప్రతి వీధిలో తిరుగుతూ రచ్చ రచ్చ చేస్తున్నాయి. కుక్కలతో పాటు పిల్లులు, కోతులు, ఎలుకలు కరిచిన రాబిస్ వస్తుంది. మిగిలిన వాటితో పెద్దగా సమస్య లేకపోయినా కుక్కలు మాత్రం గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడి చేస్తున్నాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల వల్ల ప్రజలకు, పొలాల్లో పశువులకు రక్షణ కరువైందని పలువురు వాపోతున్నారు. కుక్కల నియంత్రణకు సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టినప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోవడం గమనార్హం. ప్రజల ప్రాణాలు తోడే స్తున్న కుక్కలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రజల నుండి అసహనం వ్యక్తమవుతోంది. కుక్కలు ఎక్కడ మీద పడి దాడి చేస్తాయేమోనని బయటకు వెళ్లేందుకు మహిళలు, వృద్ధులు భయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లేగ దూడలు, మేకలు పైన దాడి చేసి గాయపరుస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో కుక్కలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

లోక కళ్యాణార్థం విశ్వశాంతి యజ్ఞం



విశాలాంధ్ర-కవిటి: లోకకళ్యాణార్థం విశ్వశాంతి యజ్ఞం చేపట్టినట్లు ఆలయ ధర్మకర్తలు పొందల కృష్ణారావు,శ్రీ రాంబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయంలో పురోహితులు నిరంజన్ పాడి చే ఆలయ ధర్మకర్తలు పొందల కుమారి కృష్ణారావు దంపతులు, సుప్రియ వెంకట శ్రీరాంబాబు దంపతులు లచే విశ్వశాంతి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజాము నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారికి ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి,రాజు స్వామి,రాజేష్ స్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. 24 గంటల పాటు అఖండ నామ సంకీర్తన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి ఏటా వైశాఖ మాసం ఆఖరి శనివారం విశ్వశాంతి యజ్ఞం జరిపించటం సంప్రదాయంగా వస్తుందని ఇలా చేయడం వల్ల పాడి పంటలతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారని నమ్మకం.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నారాయణ పురం హై లెవెల్ కాలువ మరమ్మతులు

వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ దాతృత్వం

జెసిబి తో కాల్వ పనులు చేస్తున్న దృశ్యం / వరద గుట్టును పూడ్చుతున్న ఆయకట్టు రైతులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: నియోజకవర్గం పరిధిలోని ఆమదాలవలస, బూర్జ మండలాల్లో సువరు 5 వేల ఎకరాలకు సాగునీరు అందించే నారాయణవురం ప్రోజెక్టు హై లెవెల్ కెనాల్ సుమారు 4 లక్షల రూపాయల సొంత నిధులతో వైసీపీ నాయకులు, ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చిం తాడ రవికుమార్ మరమ్మత్తులు చేప ట్టారు. కాలువలో పేరుకుపోయిన పూడిక తీయించటం, వరద లతో గండి పడిన కాలువ గట్లు మరమ్మ త్తులు చేయించటం వంటి పనులను చేయిస్తున్నారు. బూర్జ మండలం చీడి వలస దగ్గర నుండి ఆమదాలవలస మున్సి పాలిటి రావికంటిపేట వరకు గల ఈ కాలువ మరమ్మత్తు పనులను చింతాడ రవికుమార్ రైతులతో కలిసి దగ్గరుండి చేయిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ మరమ్మతు పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో గత 20 రోజులుగా పనులను రైతుల సహకారంతో చేయిస్తున్నారు. ఈ కాలువ మరమ్మత్తు పనులు పూర్త యితే ఈ ఖరీఫ్ సీజన్ లో ఆయకట్టు ప్రతి ఎకరాకు సాగు నీరు అందుతుం దని, ఇక పంటలకు ఇబ్బంది ఉండ దని రైతులు అంటున్నారు. ఇన్నాళ్ల కు కాలవ పనులు చేపట్టి సాగునీరు అందించేందుకు ప్రయత్నిస్తున్న చిం తాడ రవికుమార్ కు రైతులు అభి నందనలు తెలిపారు.

పలాస అప్పలరాజు అడ్డా..విజయం ఖాయం

వైసీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉదయ్ కుమార్



విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: పలాస నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు అడ్డా అని, మరోసారి పలాస లో వైసీపీ జెండా ఎగరేయడం ఖాయమని వైసీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు, ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం పల్లిసారథి లో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పలాస లో నిజమైన అభివృద్ధి ఫలాలు ప్రజలు చూస్తున్నారు అన్నారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారు అన్నారు. ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం ఆయన కార్యదీక్షకు నిదర్శనం అన్నారు. నియోజకవర్గం లో డబుల్ రోడ్లు వేయడం, పలాస-కాశీబుగ్గ కెటి రోడ్డు విస్తరణ, రైల్వే ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలతో ప్రజల మనసులలో అప్పలరాజు సుస్థిర స్థానం సంపాదించుకున్నారు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. విద్య, వైద్యానికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసింది అన్నారు. నాడు, నేడు పనులతో పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చివేసిన ఘనత వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది అన్నారు. ఏ సర్వేలు ఏమి చెప్పినా రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం వస్తుందని, పలాస లో డాక్టర్ అప్పలరాజు విజయం ఖాయమని జోస్యం చెప్పారు. వైసీపీ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలకు సిద్ధంగా ఉండాలని కోరారు.

కౌంటింగ్ విధులపై పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచనలు



విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జూన్ 4వ తేదిన ఓట్లు లెక్కింపు ప్రక్రియ (కౌంటింగ్) ప్రశాంత వాతావరణంల, సజావుగా జరిపేందుకు కౌంటింగ్ బందోబస్తు విధులలో పాల్గొనునున్నచిన్న స్థాయి అధికారుల నుంచి పెద్ద స్థాయి పోలీసు అధికారులకు బందోబస్తులో పాటించవలసిన విధి విధానాలు, తీసుకోవల్సిన భద్రత చర్యలపై జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి కేటాయించిన పాయింట్ లో బాధ్యతగా విధులు నిర్వహించాలి.కౌంటింగ్ కేంద్రాల్లో అల్లర్లు ఘర్షనలకు పాల్పడే వ్యక్తులను ముందుస్తుగా గుర్తించి పికప్ వాహనాలలో ఎక్కించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతిం చరాదని ఎస్పీ పేర్కొన్నారు.ఏజంట్లును కుణ్ణంగా తనిఖీ చేసి, రిటర్నింగు అధికారి జారీ చేసిన అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, బ్రీత్ ఎనలైజర్ ద్వారా ఆల్కహాల్ టెస్ట్ చేసిన అనంతరం కౌటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. 144 సెక్షన్, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు గుమ్మి గూడి ఉండకుండా చూడాలన్నారు. జాతీయ రహదారిపై, కౌంటింగ్ పరిధిలో ట్రాఫిక్ రెగ్యులేషన్, వాహనాల పార్కింగుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ఏ విధంగా ప్రశాంతంగా పూర్తి చేసామో అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా శాంతియుతంగా పూర్తి చేసేందుకు కౌంటింగ్ బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ కృషీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి ప్రేమ్ కాజల్, వి ఉమా మహేశ్వర రావు, డీఎస్పీలు శ్రుతి, శ్రీనివాసరావు, శేషాద్రి నాయిడు, ట్రైనీ డీఎస్పీ రాజా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



విశాలాంధ్ర-చింతపల్లి /జికే వీధి : అల్లూరి జిల్లా, జికేవీధి మండలంలోని రింతాడ, ధామనాపల్లి, దేవరాపల్లి, పెదవలస , శంకాడ, లక్కవరవుపేట,వంచుల, జర్రేల, మొండిగెడ్డ, జికేవిది పంచాయితీ లలోని గ్రామాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయనీ జికేవీధీ మండలం గిరిజన అర్చకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఒంద్రంగి సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా సిగినాపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో శ్రీ సద్గురు సాయిరామ్ స్వామిజీ హిందూ సనాతన ధర్మం పరిరక్షణ కోసం వివిధ దేవి,దేవతా మూర్తుల విగ్రహాలు అందించటం జరిగింది.వాటిని నిత్యం ధూప, దీప, నైవేద్యం అందించాలని, భజన కీర్తనలతో దేవునికి అలరించాలని,ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగివుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ ఉపాధ్యక్షులు వీరాస్వామి, కార్యదర్శి సింహాచలం,అర్చక సంఘం సభ్యులు చిన్నారావు, మత్యరాజు, చిన్నబాబు, సాగిన లక్ష్మణరావు, పరమేష్, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దుప్పులవాడ సచివాలయ ఉపకేంద్రం పరిధిలో గల వలసగెడ్డ కొత్తూరు, వలసగెడ్డ, శండికోరి గ్రామాల్లో డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్.త్రినాధరావు ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్థులకు చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం కేవిఎన్.కుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.